18 వ వసంతంలోకి

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 25 మార్చి 2025 పేజీలు 10

# ప్రజావాణికి 68 ఫిర్యాదులు

- ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
- అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం పై అధికా రులు ప్రత్యేక దృూవిష్టి సారించాలని జీహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను కోరారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకు మార్ నాయుడు, వేణుగోపాల్, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు అడిషనల్ సిసిపి లు గంగాధర్ ప్రదీప్ లు పాల్గొని నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 68 విన్నపా లు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ 26, ట్యాక్స్ సెక్షన్ 16, ఇంజనీరింగ్ విభాగం, హెల్త్ విభాగాలకు 4 చొప్పున, శానిటేషన్ విభాగానికి 3, యుబిడి, ఎలక్ట్రికల్, లేక్స్, ఐటీ విభాగాలకు 2 చొప్పున ఫిర్యాదులు అందగా, అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్, ట్రాన్స్ పోర్ట్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 108 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 52, సికింద్రాబాద్ జోన్ లో 18, శేరిలింగంపల్లి జోన్ లో 23, ఎల్బీనగర్ జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో 2 ఆర్జీలు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో యు బి డి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,, వాటర్ వర్క్స్ జిఎం సాయి రమణ, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి హౌసింగ్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, ఈ ఈ రాజేశ్వర్ రావు, పి వి రమణ రావు, ఎస్.ఎన్.డి.పి ఈ ఈ వెంకటేశ్వరరావు, ఓ ఎస్ డి అనురాధ, ల్యాండ్ అక్విజిషన్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా

# అభివృద్ధి పనులు

**చంపాపేట్ డివిజన్‌లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటన**

**ముందు డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ -తర్వాతనే రోడ్ల నిర్మాణం**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : చంపాపేట డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులచే కలిసి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి కి బస్తీవాసులు పలు సమస్యలను వివరించారు. దానిలో భాగంగా ఇట్టి కాలనీ నందు నూతన రోడ్ల నిర్మాణం కోసం రోడ్లు తవ్వడం జరిగింది అని తెలిపారు. కానీ ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచాక రోడ్లు వేయాలని,అనవసరంగా ముందే రోడ్లు తవ్వడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని తెలిపారు. కావున నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాక రోడ్లు వేయాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి రోడ్లు గతంలో మంజూరు చేయడం జరిగిందని,కానీ ఇక్కడ డ్రైన్స్ వ్యవస్థ సరిగ్గా లేదని తెలిసి తాత్కాలికంగా రోడ్డు నిర్మాణ పనులు అపి,నూతన డ్రైన్స్ నిర్మాణాలు చేశాక రోడ్లు వేద్దామని నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు. కావున ఇప్పుడు ఉన్న ఎనిమిది ఇంచుల డ్రైన్స్ స్థానంలో పన్నెండు ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని అలాగే మిగిలిన మూడు గల్లీలలో ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచాక అనంతరం నూతన రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. అలాగే ఇట్టి డ్రైన్స్ పనుల్లో భాగంగా ఒక వారం,పది రోజులు కొంతమేర ఇబ్బందులు జరుగుతాయి కావున కాలనీవాసులు అధికారులకు మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలని కోరారు. రాబోయే రోజుల్లో శుభోదయ కాలనీవాసులకు డ్రైన్స్ పనుల్లో శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రమ్యభారతి,షబ్బీర్,శ్రీహరి,శ్రీనివాస్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ భారస నాయకులు,మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాంనగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాంనగర్ డివిజన్ రిసాల కుర్షిద్ లో సమస్య పై స్థానికుల ఫిర్యాదు మేరకు .జలమండలి అధికారులతో కలిసి పర్యటించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ .స్థానికులను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్డు గిల్కొండ చౌరస్తా నుండి రిసాల కుర్సిద్ మజీద్ వరకు రోడ్డు మరియు ముస్లిం స్మశానంలో స్ట్రీట్ లైట్స్ కొరకు. మెస్పాచర్చి లైన్ మరియు అంబేద్కర్ నగర్ పలు ప్రాంతాలలో డ్రైనేజీ. మంచి నీటి పైప్ లైన్ వేయాలని. సీసీ రోడ్డు వేయాలని అలాగే వీధిలైట్స్ కూడా రావడం లేదని ఎమ్మెల్యే శ్రీ ముఠా గోపాల్ గారి దృూవిష్టికి తేవడంతో సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కారిస్తామని చెప్పారు. సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కారించాలని అధికారులని ఆదేశించారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ మోహన్ రాజు గారు. మేనేజర్ శివసాయి గారు. సూపెర్వైజర్ గౌస్ గీత మేడం గారు. ఏ. ఈ మురళి. ఇతర సిబ్బంది తో పాటు డివిజన్ అధ్యక్షులు టీ. శంకర్ ముదిరాజ్. ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్ రెడ్డి. ముచ్చకుర్తి ప్రభాకర్. ముక్తార్ హుస్సేన్. ముదిగొండ మురళి. ఎర్రం శేఖర్. ప్రవీణ్ ముదిరాజ్. ఇలామ్ హుస్సేన్. పూస గోరక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాధికారం వైపు యాదవులు ఉద్యమించాలి

● రాజకీయ పార్టీలన్ని యాదవులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు. ● గొర్రెల కాపరులకు ప్రతి గ్రామంలో వంద ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలి - వలసలను నివారించాలి ● అఖిల భారత యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయాదవులు రాజ్యాధికారం వైపు ఉద్యమించాలని, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదగాలని అఖిల భారత యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. కొత్లాబాద్ లో యాదవుల కుల దైవమైన శ్రీ మల్లన్న స్వామి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా అజయ్‌కుమార్ యాదవ్ హాజరై సమాజంలో నీతి, నిజాయితీకి మారుపేరు అయినటువంటి జాతి యాదవ జాతి అని, యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు యాదవులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు అన్నిపార్టీలు జనాభా దామాషా ప్రకారంగా అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్ధ సంచార జాతులుగా ఉన్నటువంటి యాదవుల పిల్లలకు గతంలో ఉన్నటువంటి సెమి నోమడిక్ ట్రైబ్స్ (ఎస్.ఎన్.టి) అర్ధ సంచార జాతుల రిజర్వేషన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్టంలో దాదాపుగా 10 వేలకు పైగా గొర్రెల కాపరుల సంఘాలు ఏర్పాటు చేసుకొని ప్రత్యక్షంగా రాష్ట్రంలో 10 లక్షల యాదవ కుటుంబాలు గొర్రెల పెంపకం మీద ఆదారపడి జీవనం సాగిస్తున్నాయని, గొర్రెలకు ఇన్సూరెన్స్ లేక పోవడం వల్ల రాష్ట్రంలో అనేక గొర్రెలు రోగాల బారిన పడి చనిపోయి యాదవ కుటుంబాలు ఆర్థికంగా నష్ట పోతున్నాయన్నారు. వలసల నివారణ చర్యల్లో భాగంగా ప్రతి గ్రామంలో యాదవ కుటుంబాలకు వంద ఎకరాలను ప్రభుత్వ భూములను కెటాయించి అక్కడే షెడ్లను నిర్మాణం చేసి గొర్లకు గడ్డి నీరు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అజయ్ కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాద వశాత్తు చనిపోయిన గొర్రె ల కాపరులకు పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలన్నారు. న్యాయమైన యాదవుల సమస్యల పరిష్కారం కోసం యాదవులు ఉద్యమించాలని, రాష్ట్ర రాజధానిలో మన సత్తా చాటి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ సేన అధ్యక్షులు బోయిన మహేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు అంకం గోపాల్ యాదవ్, గోల్కొండ మండల అధ్యక్షులు సంగినేపల్లి భీమన్న యాదవ్, అంకెల చిన్నప్పయాదవ్, ఆశ్యర్యపూర్ ఆంజనేయులు యాదవ్, కోత్లబడ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ బాబు యాదవ్, ఏజీ మల్లేష్ యాదవ్, కృష్ణ యాదవ్, రాహుల్ యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన నేరుగా ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 98 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ఆర్జీలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్ పలాని,జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. ఈ. వెంకటచారి, సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు పవన్‌కుమార్,జి. ఆశన్న,సుబ్రమణ్యం,సి.పి.ఓ. సురేందర్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## టి.బి.రహిత తెలంగాణ-భారత్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలి- కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.బి. రహిత తెలంగాణ రాష్ట్రం,భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం-ప్రపంచ టి.వి. దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని చెస్ట్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టి.వి. కేసులను గుర్తించి, త్వరగా నివేదించడం,క్షయ వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం అత్యవసరమని ఆయన చెప్పారు. హైదరాబాద్‌ను క్షయ వ్యాధి రహిత నగరంగా మార్చే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. టి.బి. వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రారంభ దశలోనే గుర్తించడం,సరైన మోతాదులో ట్రీట్‌మెంట్ ఇవ్వడంద్వారా బాధితులు భయపడకుండా,వివక్ష లేకుండా సరైన చికిత్స పొందేలా చేయాల్సిన బాధ్యత మనందరిమీద ఉందన్నారు. బి.టి.రహిత హైదరాబాద్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలన్ని తప్పనిసరిగ్గా తమ దగ్గర నమోదైన టి.బి. కేసులను అధికారికంగా ప్రభుత్వానికి నివేదించాల్సిన బాధ్యత వహించాలన్నారు. టి.బి. కేసులను నమోదు చేయడం కేవలం సామాజీక బాధ్యత మాత్రమే కాకుండా చట్టబద్ధమైన కర్తవ్యమని,ని-క్షయ పోర్టల్‌లో 150శాతం నమోదు చే సేలా లక్ష్యంను నిర్దేశించుకుని చురుకుగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా టి.బి. వ్యాధి నిర్మూలనకు విశేషంగా కృషి చేస్తున్న ఉద్యోగులను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి,డా.రాజేశ్వరి,డా. స్నేహ శుక్లా,రాష్ట్ర మహామ్మారి శాస్త్రవేత్త డా.రాజేశ్వరి,డబ్ల్యు.హెచ్.ఓ. కన్సల్టెంట్ డా. స్నేహ శుక్లా,చెస్ట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రవణ్‌కుమార్,టి.బి. అలర్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ మిస్టర్ రమేష్, ప్లాన్ ఇండియా ఎన్.జి.ఓ. మహావీర్ పి.పి.ఎం.,ఎన్.జి.ఓ.భవ్య హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ ,జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమ సిబ్బంది,జె.ఎం.జె. నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్లను దొంగలిస్తున్న యువకుడిని అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు

మియాపూర్,మేజర్ న్యూస్ : తాను పనిచేస్తున్న షాప్ లో ఓ యువకుడు దొంగతనానికి పాల్పడ్డాడు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మియాపూర్లోని క్రోమా స్టోర్లో సీలం దుర్గ సాయి వెంకట తేజ (25) అనే యువకుడు గత 7 నెలల నుంచి సేల్స్ బాయ్ గా పనిచేస్తూ చింతల్లో నివాసం ఉంటున్నాడు. కాగా ఎవరికీ అనుమానం రాకుండా ప్రవర్తిస్తూ స్టోర్లో డిస్ ప్లేలో ఉంచిన ఫోన్లను దొంగిలించాడు. అలా మొత్తం 4 ఫోన్లు పోవడంతో అనుమానం వచ్చిన స్టోర్ నిర్వాహకులు పోలీస్ కంప్లెయింట్ ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా సీసీటీవీ ఫుటేజ్లో వెంకట తేజ ఆ ఫోన్లను దొంగిలించినట్లు తేలింది. దీంతో నిందితున్ని అదువులోకి తీసుకున్న పోలీసులు అతన్ని రిమాండ్కు తరలించారు. అతని నుంచి దొంగిలించబడిన ఫోన్లను రికవరీ చేశారు.



## ఇంజెక్షన్ వికటించి నాలుగేళ్ళ బాలుడి మృతి




చందానగర్,మేజర్ న్యూస్ : ఇంజెక్షన్ వికటించి నాలుగేళ్ళ బాలుడు మృావితి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విష్ణు పారమిత హాస్పిటల్ లో చోటుచేసుకుంది.నల్లగొండ జిల్లాకు చెందిన రాజు, సిఫోరా దంపతులు తమ ముగ్గురు పిల్లలతో కలిసి రామచంద్రపురం లో ఉంటూ కంప్రెషర్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.రాజు, సిఫోరా దంపతుల కుమారుడు జాన్సన్ కు వాంతులు కావడంతో ఆదివారం మధ్యాహ్నం చందానగర్ లోని విష్ణు పారమిత ఆస్పత్రికి తీసుకువచ్చారు.అక్కడ బాలుడిని చెక్ చేసిన డ్యూటీ డాక్టర్ మెడిసిన్ రాసి ఇచ్చాడు. అయితే బాలుడి తండ్రి మెడికల్ షాప్ నుండి ఇంజెక్షన్ తీసుకువచ్చే లోపే డ్యూటీలో ఉన్న నర్స్ బాలుడికి ఇంజక్షన్ చేసినట్లు బాలుడి బంధువులు ఆరోపిస్తున్నారు.నర్సులు తనకు తోచిన ఇంజెక్షన్ చేయడం వల్లనే చిన్నారి జాన్సన్ మృావితి చెందినట్లు బాలుడి బంధువులు ఆరోపిస్తూ హైదరాబాద్, ముంబై నేషనల్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు.చందానగర్ సీఐ పాలవెల్లి, ఎస్సై ఆంజనేయులు, పోలీసు సిబ్బంది వారికి నచ్చచెప్పినా రోడ్డుపై ధర్నాకు దిగారు. దీంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ఇదే విషయంపై విష్ణు పారమిత ఆస్పత్రి యాజమాన్యాన్ని వివరణ కోరగా.. గత వారం రోజులుగా బాలుడు వాంతులతో బాధపడుతున్నాడని, ఇది వరకు వేరే ఆస్పత్రిలో చూపించారని, అక్కడ తగ్గక పోవడంతో మా ఆస్పత్రికి వచ్చారని, అప్పటికే బాబు పరిస్థితి సీరియస్ గా ఉందని డాక్టర్లు తెలిపారు.మెడిసిన్ రాశామని బాలుడి తండ్రి మందులు తీసుకువచ్చే లోపే చిన్నారి మృావితి చెందాడని, తాము ఎలాంటి వైద్యం ప్రారంభించలేదని విష్ణు పారమిత డాక్టర్లు తెలిపారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవ భారత్ నగర్ కాలనీ లో నిర్వహించిన దవాత్- ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృావిత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లింలకు ఇప్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్ మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ చేయాలి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ ’ ఎంఎంటీఎస్ రైలు లో జరిగిన ఒక అత్యాచార యత్నం గురించి బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి తమ బాధను వ్యక్త పరిచారు. ఈ సంఘటన ను రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా విచారణ చేసి అమ్మాయికి న్యాయం చేయాలని గీతా మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



## సొంత డబ్బులతో...పవర్ బోర్ మరమ్మతు చేయించిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు టి. వెంకటేశ్ యాదవ్ సోమవారం గౌతంనగర్ 141 డివిజన్ పరిధిలోని ఏకల వ్యనగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. తమ బస్తీలో గత కొన్ని నెలలుగా పవర్ బోర్ బాల్స్ పాడై పోయాయని, అలాగే పైప్ లైన్ మరమ్మత్తు చేయించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగినా ఎవ్వరూ పట్టించుకోలేదని వాపోయారు. నీటి కొరతతో తాము ఇబ్బం దులు పడుతున్నామని, సమస్యలను పరి ష్కరించాలని స్థానికులు కోరారు. దీనికి వెంకటేష్ యాదవ్ వెంటనే స్పందించి, తన సొంత డబ్బులతో పవర్ బోరును మరమ్మ తు చేయించి, బోర్ నీటిని అందరికి అందించ డంతో స్థానికులు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమా ర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచంద ర్, నాగరాజు, మోహన్ రాజ్, దశరథ్, నర్సిం గ్, శంకర్, శ్రీకాంత్, ఇస్తారి, విక్కీ కొమురయ్య, లక్ష్మణ్, మైనార్టీ నాయకుడు ఎండి ఫరీద్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ పివి సత్యనారాయణ, జన్న య్య, సిరిగిరి రాజు, ముత్యం యాదగిరి, సంజీవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రోనెక్స్ 2025 బై ది మోడరన్ లివింగ్ - అయాన్ ఎక్ఛేంజ్ వారు హైడ్రోజన్ ఇన్ క్యాన్సర్ ట్రీట్‌మెంట్

### ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గా సదస్సు నిర్వహణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైడ్రోనెక్స్ 2025, అయాన్ ఎక్స్ఛేంజ్ తాజా వెంచర్ అయిన ది మోడరన్ లివింగ్ వారు ఆరోగ్యం మరియు స్థిరత్వం స్థిరమైన భవిష్యత్తులో నీటి పాత్రను వివరిస్తూ పరిశ్రమ నాయకులు, శాస్త్రవేత్తలు మరియు నిపుణులు సోమాజిగూడలోని ధి పార్క్ లో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ది మోడరన్ లివింగ్ బిజినెస్ హెడ్ శ్రీ రవికాంత్ నిమ్ నాయకత్వం వహించారు, "అయాన్ ఎక్స్ఛేంజ్ ఇండియా మొత్తం నీటి నిర్వహణలో 60 సంవత్సరాల పాత సంస్థ. హైడ్రోజన్ వాటర్ ఫర్ వెల్‌నెస్ – ది నెక్స్ట్ రివల్యూషన్," నీటి–సానుకూల భవిష్యత్తు కోసం టిఎంఎల్ యొక్క లక్ష్యం ను హైలైట్ చేస్తూ కీలకోపన్యాసం చేశారు. "నీరు అనేది పరివర్తన. హైడ్రోనెక్స్ 2025 ఆరోగ్యం మరియు దీర్ఘాయువు గురించి," టిఎంఎల్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.
హైడ్రోనెక్స్ 2025 ముఖ్యాంశాలు: డా. ఎస్. శ్రీధర్ (ఐఐసిటి) సుస్థిరత లో పొరల గురించి చర్చించారు, డాక్టర్ బి. దినేష్ కుమార్ (ఐసిఎంఆర్–ఎన్ఐఎన్, ఎఫ్ఎస్ఎస్ఏఐ) నీటి పొదుపుని నొక్కి చెప్పారు. డాక్టర్ మనోజ్ కురియకోస్ నీటి హీలింగ్ ఎనర్జీని హైలైట్ చేసారు మరియు. శ్రీనివాసులు (సర్టిఫైడ్ హైడ్రోజన్ అడ్వైజర్) హైడ్రోజన్ నీటి ప్రయోజనాలను తెలిపారు. డాక్టర్ భరత్ పటోడియా (ఆంకాలజిస్ట్) లిక్యాన్సర్ చికిత్సలో హైడ్రోజన్‌లి పై అంతర్దృష్టులను పంచుకున్నారు. సుధాకర్ రావు నీటి అవగాహనపై ఉద్ఘాటించారు. హవాయి స్లైడ్ గిటారిస్ట్ జయవంత్ నాయుడు సంగీతం మరియు వెల్నెస్ ని కనెక్ట్ చేసారు, ఆ తర్వాత వాటర్ ఫర్ ది వాయిస్‌లెస్ జంతువుల కోసం వాటర్ బౌల్ లను ప్రమోట్ చేసారు. ఆధునిక జీవనం (టిఎంఎల్) గురించి– మోడరన్ లివింగ్ అనేది అయాన్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ యొక్క వెల్నెస్ ఇన్నోవేషన్ వర్టికల్, భారతదేశం అంతటా చేతన గృహాలకు హైడ్రోజన్ వాటర్ జనరేటర్ల వంటి అధునాతన హైడ్రేషన్ మరియు జీవనశైలి పరిష్కారాలను తీసుకువస్తుంది.




## ఫిన్‌ఫ్లూయెన్సర్ రిపోర్ట్‌ను విడుదల చేసిన సిఎఫ్ఏ ఇనిస్టిట్యూట్ ఇండియా

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పెట్టుబడులపై సలహాలు ఇచ్చే ఫైనాన్షియల్ ఇన్ఫ్లుయెన్సర్లలో కేవలం 2శాతం మాత్రమే సెబీ వద్ద నమోదు అయి ఉన్నారు. ప్రపంచవ్యాప్త పెట్టుబడి నిపుణుల సంఘం అయిన సిఎఫ్ఏ ఇనిస్టిట్యూట్, 'క్లిక్స్ అండ్ క్రెడిబిలిటీ: పెట్టుబడి నిర్ణయాలలో ఫిన్‌ఫ్లూయెన్సర్ల పాత్రను అర్థం చేసుకోవడం' అనే శీర్షికతో ఇండియా ఫిన్‌ఫ్లూయెన్సర్ రిపోర్ట్‌ను విడుదల చేసింది. ఇది చిన్న తరహా పెట్టుబడిదారుల ఆర్థిక నిర్ణయాలపై ప్రభావం చూపుతున్న ఫిన్‌ఫ్లూయెన్సర్ల పెరుగుతున్న పాత్రపై సమగ్ర విశ్లేషణను అందిస్తుంది. 1,600 మందికి పైగా పెట్టుబడిదారుల సర్వే మరియు 51 మంది ప్రముఖ ఆర్థిక ప్రభావశీలుల విశ్లేషణ ఆధారంగా రూపొందించిన ఈ అధ్యయనం రంగంలోని అవకాశాలు మరియు ముప్పులను వెలుగులోకి తెచ్చింది. విశ్లేషించిన ఆర్థిక ప్రభావశీలులలో కేవలం 2శాతం మాత్రమే సెబీ వద్ద నమోదు కాగా, 33శాతం మంది బహిరంగంగా కొనుగోలు లేదా అమ్మకానికి సిఫార్సులు ఇస్తున్నారని గుర్తించబడింది. గత ఐదు సంవత్సరాలలో భారతదేశంలో ఈక్విటీ మార్కెట్లలో చిన్న తరహా పెట్టుబడిదారుల సంఖ్య వేగంగా పెరిగింది. అయితే, ఈ పెట్టుబడిదారులలో చాలామంది ఊహాత్మకంగా పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నారని సెబీ గుర్తించింది. ఈ పరిస్థితిని నియంత్రించేందుకు కొన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, ఫిన్‌ఫ్లూయెన్సర్ ల్యాండ్‌స్కేప్‌ను సరైన దిశలో తీసుకెళ్లేందుకు మరింత ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని నివేదికలో పేర్కొంది. 82శాతం మంది ఫాలోవర్స్ ఫిన్‌ఫ్లూయెన్సర్ల సలహాపై చర్య తీసుకున్నట్లు తెలిపారు. వీరిలో 72శాతం మంది ఆర్థిక లాభాలు పొందినట్లు చెప్పినప్పటికీ, 40 సంవత్సరాల పైబడి ఉన్న పెట్టుబడిదారుల్లో 14శాతం మంది తప్పుదారి పట్టినట్లు లేదా మోసపోయినట్లు ఒప్పుకున్నారు. ఇది పెట్టుబడిదారుల కోసం ఎక్కువ నిఘా మరియు నియంత్రణ అవసరాన్ని సూచిస్తుంది. భారతదేశపు ఫిన్‌ఫ్లూయెన్సర్ వ్యవస్థ ఆర్థిక అవగాహనను విస్తృతమైన ప్రజలవరకు తీసుకెళ్లడంలో గొప్ప అవకాశాలను కలిగి ఉన్నప్పటికీ, ప్రామాణికత మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని సిఎఫ్ఏ ఇనిస్టిట్యూట్ %–% ఇండియా అధ్యక్షురాలు ఆరతి పోర్వాల్ తెలిపారు. పెట్టుబడిదారులు సెబీ–నమోదిత నిపుణుల వద్ద నుండే సలహా తీసుకోవాలని, ఫాలో అవుతున్న ప్రభావశీలుల అర్హతలను పరిశీలించాలని సూచించారు. ఈ అధ్యయనం చిన్న తరహా పెట్టుబడిదారుల ప్రవర్తనను వివిధ కోణాల్లో విశ్లేషించింది. 21%–%25 ఏళ్ల వయసు గల యువ పెట్టుబడిదారులు తరచుగా అసరైన పెట్టుబడులు పెడతారని, అయితే వృద్ధులైన వారు ప్రతి నెలా క్రమంగా పెట్టుబడులు పెడతారని తెలిపింది. యువత తక్కువ బ్రోకరేజ్ ఉన్న ప్లాట్‌ఫారాలపై ఆసక్తి చూపిస్తే, వృద్ధులు పూర్తి సేవల బ్రోకరేజీ మరియు వ్యక్తిగత మార్గదర్శనాన్ని నమ్ముతారు. ఫిన్‌ఫ్లూయెన్సర్లు ఆర్థిక విషయాలను సరళతరం చేయడంలో కీలకపాత్ర పోషించినా, 63% మంది ఫిన్‌ఫ్లూయెన్సర్లు ప్రాయోజనాల గురించి సరైన డిస్క్లోజర్ ఇవ్వడం లేదని నివేదిక పేర్కొంది. సెబీ నమోదు తప్పనిసరి చేయాలని, మరింత కఠినమైన ధ్రువీకరణ విధానాలు అమలు చేయాలని, సోషల్ మీడియా ప్లాట్‌ఫారాలపై స్పాన్సర్డ్ కంటెంట్‌కు స్పష్టమైన గుర్తింపు ఇవ్వాలని సూచించింది. భారతదేశపు పెట్టుబడి దృశ్యం వేగంగా మారుతున్న ఈ సమయంలో, ఈ నివేదిక సమకాలీన మరియు మార్గదర్శకమైన ప్రణాళికను అందిస్తోంది. సిఎఫ్ఏ ఇనిస్టిట్యూట్ విద్య, పారదర్శకత మరియు సహకారం ద్వారా పెట్టుబడిదారులను సాధికారత చేసేందుకు కృషి చేస్తోంది.


## యూరో కిడ్స్ స్కూల్ ప్రారంభం




హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ దగ్గర శ్రీ బాలాజీ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన యూరో కిడ్స్ స్కూల్ ను సోమవారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు కిడ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మంచి ఆధునికతతో కిడ్స్ కు వివిధ రకాల వసతులతో తగిన ప్రణాళికతో స్కూలును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఆమని, శ్రీదేవి, కాలనీ వా సులు సురేందర్ రెడ్డి, వెంకటేష్, సుధీర్ రెడ్డి, మహేందర్, శ్రీశైలం, రామేశ్వరి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులపై సత్వర చర్యలు

### ఉప కమిషనర్ జి.రాజు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 8 ఫిర్యాదులను స్వీకరించామని ఆయన చెప్పారు. ఇందులో టౌన్ ప్లానింగ్ – 2, ఇంజనీరింగ్ – 4, శానిటేషన్ – 1, హార్టికల్చర్‌విభాగం– 1 ఫిర్యాదులు వచ్చాయని డీసీ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య రికార్డుల నిర్వహణ ఇకపై అత్యంత సులభం

**- ఇప్పటికే 76 కోట్ల ఆయుష్మాన్ అకౌంట్స్ క్రియేట్, 50.9 కోట్ల ఆరోగ్య రికార్డులు లింక్**

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో ఆరోగ్య రికార్డుల నిర్వహణ ఇకపై సులభంగా మారనుంది. ఇప్పుడున్న వ్యవస్థ అత్యంత సవాలుగా ఉంది. అందులో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే, కాగితాలలో ఉన్న రికార్డులు పోవడం, పాడవడం, వేర్వేరు హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్లలో చెల్లాచెదరుగా ఉండటం వల్ల పునరావృత పరీక్షలు తప్పనిసరి ప్రాసెస్ గా మారింది. దీంతో రోగులకు అధికంగా వైద్య ఖర్చులు అవుతున్నాయి. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) ఈ సమస్యలను పూర్తిగా తొలగిస్తుంది. రోగుల ఆరోగ్య డేటాను సురక్షితంగా యాక్సెస్ చేసుకునేలా చేస్తుంది. రోగి అనుమతి ఉన్నప్పుడు మాత్రమే డేటా షేర్ చేయబడే అవకాశం ఉంది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ భారత ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థను డిజిటల్ విధానంతో మారుస్తుంది. మార్చి 2025 నాటికి 76 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాలు క్రియేట్ అయ్యాయి. 50.9 కోట్ల ఆరోగ్య రికార్డులు లింక్ చేశారు. ఇది కాగిత రహిత, రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ వైపు అతిపెద్ద ముందడుగుగా చెప్పవచ్చు. ఈ మిషన్‌లో కీలకంగా చెప్పాల్సినది ఏమనగా.. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతా, ఇది 14 అంకెల యునిక్ నెంబర్. ఇది రోగుల వైద్య రికార్డులను హాస్పిటల్స్, క్లినిక్‌లు, ల్యాబ్‌లు వంటి ఆరోగ్య సంస్థల మధ్య లింక్ చేస్తుంది. దీని ద్వారా రోగులు షీట్లు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. అవసరమైనప్పుడు పూర్తి వైద్య చరిత్రను హెల్త్‌కేర్ ప్రొవైడర్లు సులభంగా యాక్సెస్ చేసుకోవచ్చు. ఇందులో గోప్యత, భద్రత, ప్రాధాన్యత సంప్రదాయ వైద్య డేటా బేస్‌లతో పోలిస్తే.. ఏబీడీఎంలో ఆరోగ్య రికార్డులు కేంద్రంగా నిల్వ చేయబడవు. దీనికి బదులుగా రోగి డేటా ఆయా వ్యక్తుల దగ్గర లేదా ఆరోగ్య సంస్థల వద్ద భద్రంగా ఉంటుంది. ఈ డేటా రోగి అనుమతితో మాత్రమే షేర్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇది రోగికి వ్యక్తిగత ఆరోగ్య సమాచారంపై పూర్తి నియంత్రణ ఉంటుంది.



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ దత్తాత్రేయ కాలనీ లోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు : ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సత్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ పేర్కొన్నారు. సత్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్, కేపిహెచ్బి కాలనీలోని వృద్ధులకు, ఉదయం పూట అల్పాహారం, మంచినీళ్లు ప్యాకెట్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ వృద్ధులందరికీ మనశ్శాంతిని, ఆరోగ్యాన్ని, సంపూర్ణ ఆనందాన్ని సదా ఇవ్వాలని, ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలియజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి పేద మధ్యతరగతి ప్రజలను తమ వంతుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్చార్జిలు అరవింద్, దేశెట్టిరమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణగూడ చౌరస్తాలో రవాణా రంగ కార్మికుల నిరసన

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్డి చంద్రశేఖర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ నారాయణగూడ చౌరస్తానందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి గారి పిలుపుమేరకు ఐఎన్టియుసి ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ డి చంద్రశేఖర్ సమక్షంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్మికుల కృషి ఎంతో ఉందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినప్పటికీ హామీలు నెరవేర్చకపోవడం గరహనియామని అన్నారు. ముఖ్యంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000 లతో పాటు, రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు, ఆటోనగర్ ఏర్పాటు చేసి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన చెందారు. తక్షణమే ప్రభుత్వం హామీల అమలకు పూనుకోవాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతామని




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ క్యాబ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల ఉపేందర్, ఆటో యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎస్ దయానంద్, ఆటో యూనియన్ నాయకులు అంబదాసు, నాగరాజు, నాగ మల్లయ్య జానయ్య కనకయ్య క్యాబ్ యూనియన్ నాయకులు రఫీ నగేష్ తదితరులు పాల్గొన్నారు

# గీతంలో 27న ప్రతిష్టాత్మక టెడ్ఎక్స్

### హాజరు కానున్న మాజీ మంత్రి పళ్లంరాజు, సౌరబ్ శుక్లా, అటికా, రథిన్ రాయ్, సుబ్బు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం టెడ్ఎక్స్ కి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణం వేదిక కానుంది. గీతం విద్యార్థిని దీక్షితా చెల్లాపిల్ల టెడ్ఎక్స్ గీతం హైదరాబాద్-2025 నిర్వహణ కోసం అనుమతి పొందినట్టు స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. మార్పుకు ఉత్ప్రేరకాలు ఇతివృత్తంగా నిర్వహిస్తున్న ఈ టెడ్ టాక్స్ లో విభిన్న రంగాలకు చెందిన అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు పాల్గొని, తమ ఆలోచనలను విద్యార్థులతో పంచుకోనున్నట్టు తెలియజేశారు. అనుభవజ్ఞుడైన విధాన రూపకర్తగా పేరొందిన కేంద్ర మానవ వనరుల అభివృద్ధి, రక్షణ శాఖల మాజీ మంత్రి ఎం.ఎం.పళ్లంరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని, నాయకత్వం, విద్యా విధానం, పాలనలపై ఆలోచించదగిన దృక్పథాలను పంచుకోనున్నారు. న్యూస్ మొబైల్ వ్యవస్థాపకుడు, ఎడిటర్-ఇన్-చీఫ్, పరిశోధనాత్మక జర్నలిస్టు, గ్లోబల్ ఫ్యాక్ట్-చెకర్ సౌరబ్ శుక్లా జర్నలిజం, తప్పుడు సమాచారం, డిజిటల్ మీడియా విప్లవాలు గురించి వివరిస్తారు. ప్రముఖ పాత్రికేయురాలు అటికా అహ్మద్ ఫరూకి ప్రజల అవగాహనను రూపొందించడం, అర్థవంతమైన మార్పు వైపు నడిపించడంలో మీడియా శక్తిపై చర్చించనున్నారు. ప్రఖ్యాత ఆర్థికవేత్త, భారతదేశ 13వ ఫైనాన్స్ కమిషన్ సలహాదారు డాక్టర్ రథిన్ రాయ్ ఆర్థిక పరివర్తన, విధాన రూపకల్పన, స్థిరమైన వృద్ధి వ్యూహాలను వివరిస్తారు. ది లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సుబ్బు పరమేశ్వరన్ విద్య, విద్యార్థుల అభివృద్ధిని మార్చడంలో భావోద్వేగ మేధస్సు యొక్క కీలక పాత్రపై ప్రముఖంగా చర్చించనున్నారు. సినిమా, జర్నలిజం, రాజకీయాలు, క్రీడలు, డిజిటల్ ప్రభావంతో తమ అనుభవాలను పంచుకోనున్న ప్రముఖుల ప్రసంగాలు గీతం టెడ్ఎక్స్ ఆలోచించదగిన అనుభవాన్ని అందించగలదని ఆశిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆకర్షణీయమైన సంభాషణలు, శక్తివంతమైన కథలు, భవిష్యత్తును రూపొందించే మార్గదర్శక ఆలోచనలకు బాటలు వేయగలవని వారు అభిలషిస్తున్నారు. ఈ ఉత్సాహభరిత కార్యక్రమంలో పాల్గొని, ఆయా అంశాలపై అవగాహనను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## పెద్ద చెరువులోకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలి

హయత్ నగర్, మేజర్ న్యూస్: పల్సర్ పెద్ద చెరువులో ఎన్నో నెలలుగా ఉన్న ప్రధాన సమస్య చెరువులోకి డ్రైనేజీ నీళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలని సోమవారం జిహెచ్ఎంసి డివ్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పెద్ద చెరువు అసోసియేషన్ సభ్యులతో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెరువులో ఉన్న సమస్యలను కమిషనర్ కు వివరించారు. పెద్ద చెరువు వద్ద కు చుట్టుపక్కల కాలనీ వాళ్లు దాదావు 500 మందికి పైగా మార్నింగ్ వాకర్స్ వస్తారని, ఓపెన్ జెయ్ పరికరాలు బాగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. మరొక ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. బీరప్ప గుడి ముందు చిన్న గేటును ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల ఉన్న వాళ్లు చెత్తను




వేయకుండా చెరువును పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో పెద్ద చెరువు అసోసియేషన్ సభ్యులు వేమారెడ్డి, వెంకట్రామ్, భూమి రెడ్డి, రామేశ్వర్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి వినతుల వెల్లువ




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్ చెరు సర్కిళ్లలో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 25 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 15, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 4, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 2 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 4 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఆయా జోనల్ విభాగాల అధికారులు కూడా ప్రజావాణిలో పాల్గొన్నారు.

## భాష్యంలో వైభవంగా కల్చరల్ డే కార్యక్రమం

### ఆకట్టుకున్న విధ్యార్ధుల సాంస్కృతిక ప్రదర్శనలు

### టాపర్స్కు బహుమతుల ప్రదానం





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం భాష్యం పాఠశాల విధ్యార్దులకు సోమవారం కల్చరల్ డే కార్యక్రమం జరిగింది. ప్రల్లవి గార్డెన్స్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్దినీ, విధ్యార్దుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భాష్యం ఎకడమిక్ టాపర్స్ ప్రథమ, ద్వితీయ, ఎకడమిక్ అటెండెన్స్ ప్రథమ, ద్వితీయ బహుమతులను భాష్యం జడ్.ఈ.ఓ అంకమ రావు హాజరై అందజేశారు. రానున్న ఎకడమిక్ ఇయర్కు లీడర్స్ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్.ఈ.ఓ అంకమరావు, హై స్కూల్ ప్రిన్సిపాల్ సుజాతలు పాల్గొని విధ్యార్దులకు అభినందనలు తెలిపారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ, సి.ఈ.ఓ చైతన్య విధ్యార్దులకు అభినందనలు తెలియజేశారు.


## నర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిన నూతి శ్రీకాంత్ గౌడ్



దుందిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్, రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ భరత్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

## - ఆలయాలు భారతదేశ ఆధ్యాత్మిక సంపద -కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆలయాలు అనేవి భారతదేశం ఆధ్యాత్మిక సంపద అని మౌలా లి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీ త శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం ఆమె, మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లోని శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ ఆలయాన్ని ఇంత అద్భుతంగా పురోభివృద్ధి చేసిన ఆలయకమిటిని అభినందించారు. తాను కార్పొరేటర్ గా విజయం సాధించిన ట్టు ప్రకటించగానే తన అనుచరులతో కలిసి మొదటగా దర్శనం చేసుకున్నది ఈ ఆల యాన్నే అని ఆమె గుర్తుకు చేసుకున్నారు. అప్పుడు ఈ ఆలయం చాలా దయనీయ స్థితిలో ఉండేదని, పురాతనమైన ఈ ఆల యాన్ని అద్భుతంగా రూపు దిద్దుకోవడానికి సహకరించిన దాతలకు, ఆలయ అభివృద్ధి కోసం కష్టపడ్డ కమిటీ సభ్యులకు, అలాగే ప్రతిరోజు ఆలయానికి వస్తున్న భక్తులందరికీ శు భాభినందనలు తెలిపారు . ఆలయ అభివృద్ధితోపాటు భరత్ నగర్, శ్రామిక నగర్ నెహ్రూ నగర్, గణేష్ నగర్ కాకుండా మౌలాలి లోని అన్ని కాలనీలు కూడా అభివృద్ధి చెందు తున్నాయని, గత నాలుగున్నర ఏళ్లుగా మౌలాలి డివిజన్ ప్రజలంతా చూస్తున్నార న్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు, అలాగే దాతలందరికీ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ చేతులు మీదుగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పేదలకు ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, మహేందర్, లోకేష్, ఎల్లం, రాజేష్ యాదవ్, కిరణ్ కుమార్ , భాస్కరాచారి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన మహిళపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్ పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఈ కేసు లో సుధీర్ రెడ్డి అరెస్టు చేయాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్ మరియు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి కాలనీ చౌరస్తాలో సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు అశోక్ రాథోడ్ కొర్ర లక్ పతి నాయక్ , బాబురామ్ నాయక్, శంకర్ నాయక్ రాజు రాథోడ్ గిరిజన మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లో సుధీర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని అరెస్టు చేయకపోతే త్వరలో వేలాది మందితో డీసీపీ ఆఫీస్ ముట్టడిస్తామన్నారు. అదేవిధంగా నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్, నేషనల్ మహిళా కమిషన్ కు ఆశ్రయిస్తామని చెప్పడం జరిగింది.

## కనీస సదుపాయాలు కల్పించాలని ప్రజావాణిలో కార్పొరేటర్ సునీత రాము యాదవ్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, మురికి వాడలలో ప్రజలకు కనీస సదుపా యా లు కల్పించాలని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆమె హజరై, ఉప కమిషనర్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. దీనికి సాను కూలంగా స్పందించిన ఉప కమిషనర్ రాజు మాట్లాడుతూ.. ప్రజావాణిలో కార్పొరేటర్ తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాము యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొండపి యస్.వి గణేష్ బాబుకు సేవారత్న పురస్కారం ప్రదానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సర్వేజనా సుఖినోభవంతు(సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ)వారి సేవా స్వర్ణ నంది,విశ్వావసు ఉగాది జాతీయస్థాయి పురస్కారాలు ప్రధాన ఉత్సవం సుందరయ్య కళానిలయం బాగ్లింగంపల్లి జాతీయ వినియోగదారుల మండలి అధ్యక్షులు మందడి కృష్ణారెడ్డి సభాధ్యక్షతన జరిగింది , గౌరవ అతిథి గా కళా రత్న డా. ఎస్పీ భారతి జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య విశ్రాంత హైకోర్టు జడ్జి, చైర్ పర్సన్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తెలంగాణ, జస్టిస్ నారాయణ విశ్రాంత హైకోర్టు జడ్జి,ముఖ్యఅతిథిగా, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ విశిష్ట అతిథి గౌరవనీయులు లయన్ డాక్టర్ జి మహేందర్ కుమార్ రెడ్డి ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ , ఈ సూర్యతేజ కొరియో గ్రాఫర్, యోగా మాస్టర్ లయన్ డాక్టర్ ఎస్ కోటేశ్వర రావు , లయన్ ఉమా శంకర్ రెడ్డి గారు,శ్రీ పెంటపాటి కృష్ణాది శేషు , లయన్ శ్రీమతి నైనా దేవి విచ్చేశారు మందడి కృష్ణా రెడ్డి మాట్లాడుతు తల్లీ దండ్రులను ప్రేమ గా భాధ్యత తో సేవించాలి అని, జస్టిస్ చంద్రయ్య గారు మాట్లడుతూ ప్రేమ సేవా అవసరమన్నారు.సర్వేజనా సుఖినోభవంతు సంస్థ స్థాపకులు లయన్ డాక్టర్ ఈఎస్ సూర్యనారాయణ మాస్టర్ గారు మాట్లాడుతూ 8వ వార్షికోత్సవం, సేవా స్వర్ణ నంది విశ్వావసు ఉగాది జాతీయ పురస్కారములు గత రెండు నెలలుగా అభ్యర్థులను చాలా క్షుణ్ణంగా పరిశీలించి ఎంపిక చేయడం జరిగింది . వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన వారికి , సేవ చేసిన వారికి సత్కరించడం మా అదృష్టం, అందరికీ సంఘం పట్ల , వృత్తి పట్ల బాధ్యతను పెంచుతాయని , ప్రోత్సహిస్తాయని ఆశిస్తున్నాను.గణేష్ బాబు వృత్తి సీనియర్ కస్టమర్ ఇంజనీర్, క్రికెట్ క్రీడాకారులు, అంపైర్, యోగా టీచర్వృత్తి కూడా సర్వీసెస్ డిపార్ట్మెంట్, ప్రవృత్తి సేవ, గత మూడు దశాబ్దాలుగా తన కష్టార్జితంతో ప్రతినెలా పది శాతం వివిధ రంగాలలో చిన్నపిల్లల ఆరోగ్యం చదువు ఆహారం ,అట్లాగే పెద్ద వాళ్ళ ఆరోగ్యం ఆహారం, దేవస్థానాల నిర్మాణ మునకు, సాహిత్య సేవలో గ్రంథాల ముద్రణకు, యోగ, క్రికెట్ పోటీలలో విజేత లకు బహుమతులు, కర్మకాండలకు, హాస్పటల్ ఖర్చులకు, ప్రకృతి వైపరీత్యాలకు, ఉచిత హోమియో డాక్టరుగా ఇట్లా ప్రతి రంగంలో కూడా తను సహాయం చేస్తూ నిరాడంబరంగా, దేశభక్తితో, బాధ్యతగా, నిస్వార్థముగా, నిబద్ధతతో జీవిస్తూ తన తల్లిదండ్రుల ఆశయసాధనకు కనుగుణంగా సామాజిక సేవ చేస్తున్నందుకు అత్యున్నత " సేవా రత్న" పురస్కారం 2025 కు ఎంపిక జరిగింది.గణేష్ బాబు మాట్లాడుతూ తాను చిన్నప్పటీ నుండి తన తల్లిదండ్రుల నుంచి ఈ సేవాతత్పరత నేర్చుకున్నానని, నేను పనిచేస్తున్న కంపెనీకి (22/7సొల్యూషన్స్), తనకు సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు, మిత్రులకు, తాను ప్రేమించే వాళ్లకు, తనను ప్రేమించే వాళ్లకు కృతజ్ఞతలు, నన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన నిర్వా హకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ , బాధ్యత ఇంకా ఇంకా పెరుగు తున్నది, తనకు సేవా శక్తిని ఇవ్వవలసిందిగా భగవంతుని కోరుకుంటున్నాను. ..అన్నారు.

# ప్రజలకు సేవకుడిగా ఉంటా

- మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్
- సొంత నిధులతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రెడ్డిశెట్టి
- ప్రతీ బస్తీ అభివృద్ధికి కృషి చేస్తా





జవహర్ నగర్, మేజర్న్యూస్ః పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవకుడిగా ఉంటానని జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. 5వ డివిజన్లోని కెఎన్ఆర్ కాలనీలో మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సహకారంతో కాలనీ వాసుల సొంత నిధులతో 260 మీటర్ల భూగర్బ డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక కాలనీ అధ్యక్షులు నంగునూరి అశోక్కుమార్ గుప్త, స్తానికులతో కలిసి రెడ్డిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఎన్నికల్లో స్థానికులను కాదనకుండా స్తానికేతరుడిని గెలిపించడం వల్ల 5వ డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజా సమస్యలను పరిష్కరించకుండా నమ్మిన ప్రజలను మోసం చేసి నట్టేట ముంచాడని ఆరోపించారు. జవహర్నగర్లోని ప్రతీ బస్తీని అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పేదప్రజల సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కోన్నారు. కాలని అభివృద్ధికి సొంత నిధులను వెచించి సహకారం అందిస్తున్న రెడ్డిశెట్టి శ్రీనివాస్కు కాలనీవాసులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు కూటికంటి వెంకటేష్గౌడ్, రాజు,రాములు, రాజుగౌడ్, మాదవ్, శంకర్, మోహన్, యాదలక్ష్మి, యాకమ్మ, కాలనీ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## ఆలయ అభివృద్ధికి ముందుకు వస్తున్న దాతలకు కృతజ్ఞతలు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి ముందుకు వస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన%శ్% ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ గరుత్మంతుడు స్వామి వార్ల విగ్రహాల కోసం కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రెండు లక్షల రూపాయలు, కూకట్ పల్లికి చెందిన మాధవరం రామచంద్ర రావు లక్ష రూపాయల విరాళములను సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి అందించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, తూము శ్రావణ్ కుమార్, ఆలయ కమిటీ మాజీ ఛైర్మెన్ తులసి రావు, మర్యాద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆరాధ్యుడు ఆర్ కృష్ణయ్యకు క్షమాపణలు చెప్పాలి

## రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల సమస్యలపై దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బిసి విద్యార్థి యువజన సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్ హెచ్చరించారు. ఆర్ కృష్ణయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంటనే ఆయన కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇతర బీసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీసీ వాదాన్ని పక్కనపెట్టి డబ్బు సంచులకు అమ్ముడుపోతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ నోటిని అదుపులో పెట్టుకోవాలని కోరారు. ఆర్ కృష్ణయ్య పైన టీవీ ఛానల్స్, చర్చా వేదికలు, సమావేశాల్లో విమర్శిస్తే ఎంతటి వారికైనా బీసీ నేతల చేతుల్లో దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు. బీసీ వాదాన్ని పక్కనపెట్టి అవకాశవాద జండాలను నెత్తిన పెట్టుకొని ఊరేగుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీల ప్రతినిధిగా మాట్లాడితే సహించ మన్నారు. బీసీ జాతికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. పదవుల కోసం తాను ఏనాడు పాకులాడలేదని, పదవులే తనను వెతుక్కుంటూ వచ్చాయని అన్నా రు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేం నరే ందర్ రెడ్డి, జాజుల శ్రీనివాస్ గౌడ్ ను నమ్మితే బంగ పాటుకు గురిగాక తప్పదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం అధ్యక్షులు చెరుకు రామచందర్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అనం తయ్య, బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రామ్ కోటి, విద్యార్థి సంఘం ని ఖిల్ ,పటేల్ ,ఎంబీసీ విద్యార్థి యువజన సంఘం బడే సాబ్, బీసీ నాయకులు రాజు నేత, మణికంఠ ,ప్రభాకర్ రెడ్డి, కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు

# నేటి తరం యువతలో మార్పు సమాజానికి శుభ పరిమాణము : పివిపి ఆంజనీ కుమారి




ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : శ్రీ మయూరి నిత్యాలయ సాంస్కృతిక సేవ సమితి ఆధ్వర్యంలో ఉగాది 2025 విజయోత్సవాలు సందర్భంగా తమ విద్యార్థులతో కూచిపూడి భరతనాట్యం జానపద రంగాలలో ప్రతిభ చాటిన విద్యార్థులతో ప్రదర్శన సందర్భంగా చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన అంజనీ కుమారి ప్రసంగించారు. తల్లిదండ్రులను నృత్య గురువులను ఉద్దేశించి మాట్లాడటం జరిగినది, ప్రస్తుత పరిస్థితులు యువతకు చాలా అనుకూలంగా ఉన్నాయి అలాగే మీకు ఇష్టమైన సబ్జెక్టు ఎన్నుకునే అధికారం మీ చేతుల్లోనే ఉంది, ఈ సమాజంలో జీవించటానికి చదువు ఒక్కటే మార్గం కాదు. మీరు ఎన్నుకునే మార్గంలో అనేక రకాలైన రంగాలలో మీరు మీ నైపుణ్యాన్ని చూపించే కాలం మీ ముందు ఉంది, ముందుగా ఈ ఆధునిక సమాజంలో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ ఒక కుటుంబం సంతోషంగా నలుగురు కూర్చొని మాట్లాడుకునే టైం దొరకక ఒకే ఇంట్లో ఉంటున్నా మనము ఎన్నుకున్న రంగంలో మనము బిజీగా ఉంటూ ఎవరికి వారం యమునా తీరుగా ఉంటున్నాము ఒకపక్క మన తెలంగాణలో పదో తరగతి పరీక్షలు.. పరీక్షలు రాసే విద్యార్థులు వారి తల్లిదండ్రులు బిజీ అయినా ఈరోజు ఉగాది పచ్చడి తింటే తీపి పులుపు కారం తో ఎంత రుచిగా ఉంటుందో అంతకంటే ఈ హాలు అటు తల్లిదండ్రులతో నాట్య గురువులతో మరియు ప్రదర్శన ఇచ్చిన నాట్య మయూరాలు తో ఎంతో ఆహ్లాదముగా ఆనందంగా ఉంది ఒకపక్క గురువుల ఉచ్చరణ ఉగాది రోజు పండితుల పఠనం పిల్లల యొక్క సందడి అందరం ఒకచోట చేరి ఉగాది పచ్చడితో సంతోషం పంచుకోవడం లాగా ఈరోజే ఉగాది నా అన్నట్లు ఉంది.. అసలు మనకు ఇంత టైం ఈ హైదరాబాదులో ఉందా అనిపిస్తుంది, నిజమే మానవుడు తలుచుకోవాలి దేన్నైనా మనము సాధించే సత్తా ఒక భారతీయులకే ఉంది మరి నిన్న మతాలు భిన్న సాంస్కృతులు కలిగిన భారతదేశం సాంప్రదాయాలకు పుట్టినిల్లు.. ప్రపంచం మొత్తం భారతదేశము వైపు చూస్తుంది మరి మనము ఒక సెల్ ఫోన్ ఉంటే చాలు ప్రపంచం మొత్తం మన దగ్గరే ఉన్నట్టు మనం ఫీల్ అవుతున్నాము, ముందుగా తల్లిదండ్రులకి గురువులకి హృదయపూర్వక పాదాభివందనాలు ఎందుకో తెలుసా ఈ కాలంలో కొంత టైం మనం పిల్లలతో గడిపితే పిల్లలు మనకి ఎంత సంతోషకరమైన వాతావరణాన్ని వాళ్ళ గురువుల ద్వారా మనకి కల్పిస్తున్నారు కనుక మనము మన పిల్లలతో ఒక తల్లిదండ్రులుగా కాకుండా ఇంటికి పెద్దలుగా కాకుండా ఒక స్నేహితుల్లాగా ఉండగలిగితే కొంత టైం మనం వాళ్లకి ఇస్తే ఎన్నో ఇలాంటి అద్భుతాలను ఇంకెన్నో మనం ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వహణ కర్త శ్రీ ఆర్ ఎస్ ఎస్ రామకుమార్, మరియు నాట్య కిన్నెర నందిత రాజనాల నాచే గురువులు అయినా శ్రీమతి , ప్రశాంతి హంస కూచిపూడి కళానిలయం, మరియు నాట్య గురువు కల్పన రహని డాన్స్ అకాడమీ, మరియు నాట్య గురువు. అంజలి రెడ్డి నృత్య మాల నాట్య అకాడమీ, తమ శిష్య బృందంతో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమం శ్రీమతి శ్రీదేవి గారు మరియు కార్యక్రమం రూప కర్త శ్రీ రామ్ కుమార్ ఎంతో ఉత్సాహంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేయడం అలాగే కార్యక్రమం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగినది

# అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు కేటాయించాలి

## సిపిఐ నాయకుల డిమాండ్





హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం హయత్ నగర్ మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శి బాతరాజు నర్సింహ్మా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ హయత్ నగర్ మండలంలో అర్హులైన నిరుపేదలకు గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే గృహాలు కేటాయించాలని, అలాగే తాజా ఇంటి సర్వే ఆధారంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, కొత్తగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీలను వెంటనే అమలు చేసి, మహిళా పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు. గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో పేదలు సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే పథకాలను అమలు చేయాలని సూచించారు. హయత్ నగర్ మండల కేంద్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు, 40, 70, 100 గజాల స్థలాల్లో ఇంటి నిర్మాణానికి రూ. 6 లక్షల సహాయం కూడా అందించాలన్నారు. అనంతరం మండల రెవెన్యూ తహశీల్దార్ జానకికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మగ్రి శోభన్, బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి రామావత్ సక్రు నాయక్, మండల కార్యవర్గ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపక్ రెడ్డి జన్మదిన వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి జన్మదిన వేడుకలు బీజేపీ నగర కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తధాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రరెడ్డి, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు కృష్ణ గౌడ్, అజయ్, సూర్య ప్రకాష్ సింగ్, వనం రమేష్, కిలారి మనోహర్, ప్రశాంత్, ప్రేమ్, రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, యశ్వంత్, అవినాష్, చక్రి, గణేష్, మనోజ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారం


అల్లాపూర్, మేజర్న్యూస్ : గాయత్రీనగర్ సంక్షేమ సంఘమునకు నూతనంగా ఎన్నికైన బీ.కృష్ణారావు ప్యానెల్ సంభ్యులందరూ ప్రమాణ స్వీకారం గాయత్రీనగర్, చంద్రాగార్డెన్స్లో ఈ నెల 25వ తేదీ, మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి జరుగుతున్నట్లు తెలిపారు. అలాగే రాత్రి 8.గంటలకు విందు ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు వీ.కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్లు పాల్గొంటారని అన్నారు. అధ్యక్షులుగా వి.కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా కె.ప్రేమ్కుమార్, జనరల్ సెక్రటరీగా జి.వెంకట రమనాచారి, ట్రెజరర్ బి.శ్రీలత, చైర్మన్ జి.లక్ష్మణగుప్త, వైస్చైర్మన్ కె.కాశీనాథ్ చారిలను ప్యానల్ సభ్యులుగా ఎన్నుకుంటున్నట్లు అధ్యక్షుడు వి.కృష్ణారావు తెలిపారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హయత్ నగర్ మండల్ ఆఫీస్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు అంటూ సర్వే నిర్వహించిన ప్రభుత్వం అర్హులను ఎవరిని లిస్ట్ అవుట్ చేయలేదని ఆరోపించారు. లిస్ట్ అవుట్ చేస్తే వెంటనే అర్హులను ప్రకటించాలని అన్నారు. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన లు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సి పిఐ పార్టీ నాయకులు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లోని సంతోషమా నగర్ లో సాయి బాబా భజన మండలి వార్షికోత్సవం రామిడి శంకర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంపతులు హాజరైనారు.

# ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది సీఎం సహాయనిధి

## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల అభివృద్ధికి పాటుపడుతుందని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమరాజు కు రూ.60,000, జి. లక్ష్మిమ్మకు రూ. 35,000 సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంలో తల్లి బోధనల ద్వారా అనేక విషయాలు అవగతమవుతాయి

● డా. అనుపమ్ శర్మ ● విఎన్ఆర్ విజెఐఈటీలో ఘనంగా వార్షికోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాల్యంలో తల్లి బోధనల ద్వారా అనేక విషయాలు అవగతమవుతాయని, వయసు పెరిగే దశలో చుట్టుపక్కల సమాజంలో జరిగే విషయాల పట్ల అవగాహన పెరుగుతుందని డా. అనుపమ్ శర్మ అన్నారు. సోమవారం విఎన్ఆర్ విజెఐఈటీ కళాశాల 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఫర్ స్పెషల్ ప్రాజెక్ట్స్, డి ఆర్ డి ఓ, డా. అనుపమ్ శర్మ విచ్చేసి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన సముపార్జనలో జాగ్రత్త వహించాలని అన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ జ్ఞానసముపార్జన దిశాగా అడుగులు వెయ్యాలని అన్నారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. మరో అతిథి, బాలానగర్ జోన్ డివ్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, కె. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మంచి అలవాట్లు,



ఆలోచనలు, విషయ పరిజ్ఞానం మనిషి ఎదుగుదలకు దోహద పడగలదని అన్నారు. విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైన దశ అని, ఈ దశలో విద్యార్థులు అనవసరమైన విషయాల పట్ల ఆకర్షితులు కాకుండా విద్య పై శ్రద్ధ పెట్టాలని కోరారు. తాను జీవితం లో ఎన్నో ఆటు పోట్లను



ఎదుర్కొని అభివృద్ధిని సాధించానని చెప్పారు. విద్యార్థులు కృషితో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. విజ్ఞాన జ్యోతి జనరల్ సెక్రటరీ, కె. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎంతో మంది పెద్దల సమిష్టి కృషి విఎన్ఆర్ విజెఐఈటీ ఆవిర్భావమని అన్నారు. కళాశాల ఎదుగుదలలో ఎందరో వ్యక్తుల సహకారం, కృషి ఉందని అన్నారు. అలాగే అధ్యాపకులు, విద్యార్థుల సహకారం తోనే విఎన్ఆర్ విజెఐఈటీ ఉత్తమ కళాశాల గా ఎదిగిందని అన్నారు. ప్రిన్సిపాల్, విఎన్ఆర్ విజెఐఈటీ డా. సీ డి. నాయుడు, డైరెక్టర్ ఫర్ అడ్వాన్స్మెంట్. డా. బి. చెన్నకేశవ రావులు తమ ప్రసంగంలో కళాశాల సాధించిన ప్రగతి గురించి వివరించారు.

# ఘనంగా మిర్యాల రాఘవరావు జన్మదిన వేడుకలు





చందానగర్,మేజర్ న్యూస్ : మిర్యాల రాఘవరావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు,స్నేహితులు,కార్యకర్తలు ఆయన ఇంటికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సోమదాసు సత్యనారాయణ రెడ్డి, నరేందర్, విష్ణుమూర్తి, త్రినాథ రావు, దాసరి రంగారావు, అందే శ్రీరామ్ మూర్తి, సత్తిబాబు, నూకల మల్లేశ్వరరావు,, ఆవుల రంగబాబు, తిరుమల రావు, అప్పారావు, సుబ్బారావు, ఎదురుల, అభిమానులు పాల్గొని రాఘవరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

## రేర్ ఫుట్ వేర్ ప్రారంభోత్సవంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని వ్యాపారులు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందజేసి గుడ్ విల్ సాధించాలని బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాల పై ఆధార పడకుండా స్వయం ఉపాధితో ఉన్నతులుగా ఎదగాలన్నారు. బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్కాలనీ లేబర్ అడ్డా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రేర్ ఫుట్ వేర్ షో రూమ్ను కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షో రూమ్ యజమానులు కిషోర్, సంధ్య,తేజ, పవన్, నాయకులు కల్లు విష్ణువర్ధన్రెడ్డి, రామ్రెడ్డి, మోహన్రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 7 నుండి 10 వరకు స్పోర్ట్స్ మీట్

## జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, మీడియా ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బందికి క్రీడా పోటీలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఏప్రిల్ 7 నుండి 10 వరకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ అదనపు కమీషనర్ యాదగిరి రావు తెలిపారు. ఇట్టి ఈవెంట్లో 150 మంది కార్పొరేటర్లు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు/సిబ్బందికి మహిళలు, పురుషుల కేటగిరి లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలు విక్టరీ ప్లే గ్రౌండ్, ఉప్పల్ స్టేడియంలో 07-04-2025 నుండి 10-04-2025 వరకు ఉదయం, సాయంత్రం సెషన్లలో జరుగుతాయని పేర్కొన్నారు. అన్ని లీగ్ మ్యాచ్లు 09-04-2025 నాటికి పూర్తి చేయడం జరుగుతుందని, ఫైనల్స్ 10-04-2025 న జరుగుతాయని తెలిపారు.

★**నిర్వహించు క్రీడల వివరాలు: ...** క్రికెట్ (పురుషులు) వ్లా ట్రైనింగ్ సెంటర్ గ్రౌండ్, ఫతుల్లా గూడ, నాగోల్ కబడ్డీ (పురుషులు) విక్టరీ ప్లే గ్రౌండ్ వాలీబాల్ (పురుషులు) విక్టరీ ప్లే గ్రౌండ్ ,చెస్ (పురుషులు మహిళలు) విక్టరీ ప్లే గ్రౌండ్ షటిల్ బ్యాడ్మింటన్ (పురుషులు మహిళలు) ఉప్పల్ ఇండోర్ స్టేడియం, మ్యూజికల్ చెయిర్ (మహిళలు) విక్టరీ ప్లే గ్రౌండ్ . టెన్నికాయిట్ (మహిళలు) విక్టరీ ప్లే గ్రౌండ్. క్యారమ్స్ (పురుషులు మహిళలు) విక్టరీ ప్లే గ్రౌండ్. లెమన్ స్పూన్ రేస్ విక్టరీ ప్లే గ్రౌండ్, అథ్లెటిక్స్ విక్టరీ ప్లే గ్రౌండ్, ఆయా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు టీంలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

మొదటి బహుమతి ₹10,000 , రెండో బహుమతి ₹6,000, మూడో బహుమతి ₹3,000 అందజేస్తారని తెలిపారు. ఆయా క్రీడల్లో ఆసక్తి గలవారు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం లో పాల్గొనాలని సూచించారు.

# టెన్త్ విద్యార్థులకు మజ్జిగ, వాటర్ బాటిల్స్ అందజేసిన చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమండుతున్న ఎండలతో అల్లాడుతు పదవ తరగతి పరీక్ష రాస్తున్న విధ్యార్దులకు మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ మజ్జిగ, వాటర్ బాటిల్స్ అందజేస్తు తన సేవా తత్పరతను చాటుకున్నారు. నిరంతరంంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శంకర్ ప్రతి సంవత్సరం మాదిరిగా పదవ తరగతి విధ్యార్దుల దాహార్తిని తీర్చడానికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. సోమవారం బిఎన్రెడ్డినగర్ డివిజన్ సాహెబ్నగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద పరీక్షల రాసి బయటకు వచ్చిన సుమారు 3 వందల మందికి ఆయన వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. పరీక్షలు రాస్తున్న విధ్యార్దులు ఎలాంటి ఆంధోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమానికి సహకరించిన సుజాత రామక్రిష్ణకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యోగిత కిరణ్, చేపూరి సునీత తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంబాగ్‌లోని గోశాలను సందర్శించిన కాశికి చెందిన పలువురు సాధువులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మహాకుంభ మేళానుంచి అవహమ్ ఆఖాఢాకు చెందిన మహాయోగి స్వామి పవన్ గిరిజీ మహరాజ్,నాగ్ బాబా మహేంద్ర గిరి తమ శిష్యులతోకల్సి నగరంలోని సీతారాంబాగ్లోగల గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు సాధు మహరాజ్లకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్, అఖిల భారత్ హిందూ మహాసభ,జగన్నాథ్స్వామి మఠ్,ఓం పీఠంద్వారా సాధు మహరాజ్లకు ఘన స్వాగతం పలికి,సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమలేష్ మహరాజ్, రిధేష్ జాగిర్దార్,వెంకటేష్ గుప్తా,పి.బాలకృష్ణ తదితరులు సాధువులకు ఘనంగా సత్కరించారు.

# పేద ప్రజలకు రాందేవ్ ఆస్పత్రి చేస్తున్న సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, పేద ప్రజలకు రాందేవ్ ఆస్పత్రి చేస్తున్న సేవలు అభినందనీయం అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం (టిబి డే) సందర్భంగా కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్లో టిబి అవగాహన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు విచ్చేసి డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజల్లో టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎక్కువగా పేద ప్రజల్లో టిబి వ్యాధి లక్షణాలు తెలుసుకోలేక వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. టిబి నిర్మూలనకు ప్రభుత్వం కూడా సహరించాలి అన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, రెండు వారాలకు పైగా దగ్గు ఉన్నట్లయితే వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. క్షయ వ్యాధి పైన అవగాహన కల్పించేందుకు తమవంతు కృషి చేస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు , బాలాజీనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, లలిత, శారద, పృథ్వి రాజ్, సిఈఓ డా.యోబు, డిఎంహెచ్ఓ ఉమ గౌరీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీదేవి, పద్మావతి, మమతా, మౌనిక, శ్రావణ్, శోభరాజ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## నర్సారెడ్డి భూపతిరెడ్డి






దుండిగల్ మేజర్ న్యూస్ : జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, పార్టీశ్రేణులు విజయవంతం చేయాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి సూచించారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ జిల్లా సన్నాహక సమావేశంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు, శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కో ఆర్డినేటర్లు ఫహీమ్, బండ్రు శోభారాణి, ఉజ్మ శాకిర్, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అమలు చేస్తున్న పథకాలు భేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి ద్వారా నగరంలో అమలు చేస్తుతున్న వివిధ పథకాలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దోహద పడుతున్నాయని ట్రైనీ ఐఏఎస్ లు అభిప్రాయపడ్డారు. 2023 సంవత్సరంలో ఐఏఎస్ లుగా ఎంపికై తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపు అయిన ట్రైనీ ఐఏఎస్ లు పలు జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేసి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రజలకు అందిస్తున్న సేవలు, సంస్థ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల గురించి జిహెచ్ఎంసి కి వచ్చిన ట్రైనీ అధికారులకు కూకట్ పల్లి జోనల్ అధికారి అపూర్వ చౌహాన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ శానిటేషన్, భవన నిర్మాణ వ్యర్థాలు (సి అండ్ డి), హెల్త్, వెటర్నరీ, ఎంటమాలజీ, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, ఎస్.ఎన్.డి.పి, ఎస్.ఆర్.డి.పి, సి.ఆర్.ఎం.పి పథకాలు, రెవెన్యూ, యు బి డీ, స్పోర్ట్స్, డబుల్ బెడ్ రూం ఇళ్లు, నాలా పూడికతీత, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్, స్ట్రీట్ లైట్ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ తో పాటుగా వికారాబాద్ జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ గా పని చేసిన మిస్ ఉమా హారతి, నారాయణ పేట్ లో పనిచేస్తున్న మిస్ గరిమ నారుల, ఈ ఈ యస్ ఎస్ డి మనోజ్ (సంగారెడ్డి), అజయ్ యాదవ్ (కరీంనగర్), సాకేత్ కుమార్ (నిజామాబాద్), అభిగ్యాన్ మాల్వియా (ఆదిలాబాద్), మృణాల్ శ్రేష్ఠ (ఖమ్మం జిల్లా) అసిస్టెంట్ కలెక్టర్లు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోర్స్ డైరెక్టర్ డా.కందుకూరి ఉషా రాణి, జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ దోబీ ఘాట్ స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలి

## ఆకుల సతీష్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సర్వే నెంబర్ 148, చింతల్, భగత్ సింగ్ నగర్లో ఉన్న దోబీ ఘాట్ (మొగుళ్ళకుంట) స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలలి చింతల్ డివిజన్ బీజేపీ ఆకుల సతీష్ సంబంధిత అధికారులను కోరారు. ఈ విషయమై సోమవారం చింతల్ కాలనీ ప్రజలతో కలిసి ఆకుల సతీష్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ను అక్రమంగా ఆక్రమించుకుని, గత సంవత్సరం నవంబర్ నుండి దాదాపు 2,000 గజాల స్థలంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల సహకారంతో కొనుగోలు, అమ్మకాలు జరగడం, అలాగే రూముల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లో ఉన్న ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించి, ఆ ప్రదేశంలో పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా జగద్గిరిగుట్ట పైప్లైన్ నుండి వచ్చే 30 ఫీట్ల నాలాను పునరుద్ధరించి, అందమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ వారంలో చర్యలు తీసుకోకపోతే హైడ్రా కమిషనర్కు డిప్యూటీ కమిషనర్పై ఫిర్యాదు చేస్తామని అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సదానంద, నల్ల జై శంకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు పత్తి సతీష్, డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి, జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షులు పులి బలరామ్, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ శ్యామ్, బిజెవైఎం నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఆదిత్య, రామ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో...కార్పొరేటర్ శ్రవణ్ పాదయాత్ర



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, న్యూ విద్యానగర్, ఓల్డ్ నేరేడ్ మెట్ లలో ఆదివారం సాయంత్రం కార్పొరేటర్ శ్రవణ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ నగర్ రోడ్డు పూర్తి చేయాలని, కమ్యూనిటీ హాల్ ను వెంటనే ప్రజలకు ఉపయోగంలోకి తీసుకు రావాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. న్యూ విద్యానగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసు కువచ్చారు. రోడ్ల స్వీపింగ్ అధ్వానంగా ఉండ టంతో ఏఎంఓహెచ్ మంజుల పని తీరు పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్ల పైన, ఖాళీ ప్రదేశాలలో ఆకతాయిలు చేరి గంజాయి తాగుతున్నారని కాలనీ వాసులు కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన వెంటనే నేరేడ్ మెట్ ఎస్ఐ రమేష్ కు ఫోన్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ...త్వరలోనే ఓల్డ్ నేరేడ్ మెట్ లోని మిగిలిన వీధుల్లో భూగర్భ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. వీధి దీపాల సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని ఏ. ఈ వెంకటేష్ కు ఆయన సూచించారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లు, వంగి పోయి ఉన్న పురాతన మైన విద్యుత్ పోల్స్ పై తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు నందు యాదవ్,శ్రీదేవి, సంతోష్, మురళి గౌడ్, ఆకారం సాయి, మాధ వ్, సతీష్, శంకర్, రమేష్, వంశీ, శ్రీలక్ష్మి,అపర్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# టెన్నిస్ వాలీబాల్ రాష్ట్ర మినీ యూత్ విభాగాల్లో జట్ల ఎంపిక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ పాఠశాల బోయినపల్లి లో రాష్ట్ర మినీ యూత్ విభాగాల్లో రాష్ట్ర జట్ల ఎంపిక నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి సుమారు వంద మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం బాధ్యుల పర్యవేక్షణలో జట్ల ఎంపిక విజయవంతంగా నిర్వహించారు. ఎంపికైన రాష్ట్ర జట్లు మే నెల 1- 4 తేదీలలో ఒరిస్సా రాష్ట్రంలో జరగనున్న 26వ జాతీయ పోటీలలో పాల్గొననున్నాయి. గత జనవరిలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సబ్ జూనియర్ జాతీయ పోటీల్లో పాల్గొన్న రాష్ట్ర జట్లలో సబ్ జూనియర్ బాలుర జట్టు ఛాంపియన్ షిప్ గెలిచి ప్రథమ స్థానంలో నిలిచిన జట్టు క్రీడాకారులను రాష్ట్ర సంఘ బాధ్యులు అభినందించి ఆశీర్వదించారు. ఫిబ్రవరి 8 పూణెలో జరిగిన భారత టెన్నిస్ వాలీబాల్ సమాఖ్య ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ శంకర వర ప్రసాద్ యాదవ్ పాల్గొని సమాఖ్య కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన సందర్భంగా ఈ క్రీడను 2008 ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేసిన తరుణగిరి నరసింహం, ప్రస్తుత సి.ఇ.ఓ, ఇతర రాష్ట్ర సంఘ బాధ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రసంఘం అధ్యక్షుడు డా. బాల్‌రాజ్, కార్యదర్శి శివశంకర్ వర ప్రసాద్‌యాదవ్, కోశాధికారి శీలం రాజిరెడ్డి, రెఫరీస్ బోర్డు చైర్మన్ బ్రహ్మం, కార్యవర్గ సభ్యులు సునీత, వెంకటేశ్వర్లు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, వార్డెన్ శర్మ పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు : జగదీశ్వర్ గౌడ్

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు డివిజన్ పరిధిలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ 5 ఫేస్ అపార్ట్మెంట్ లో పర్యటించి, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ దృష్టికి వచ్చే మౌలిక వసతుల సమస్యలకు పరిష్కారం చూపుతామని, మౌలిక సదుపాయాల కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్ లో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి మేనేజర్ శ్రీధర్, స్థానిక ప్రజలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



అనంతరం కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూర్తి, చిన్న బాబు, కోటేశ్వరరావు, అశోక్, జితేందర్ సింగ్, మహిళలు జ్యోతి రెడ్డి, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీకి అత్యవసర సిజేరియన్ సర్జరీచేసి,తల్లి-శిశువును కాపాడిన నాంపల్లిలోని కేర్ ఆసుపత్రి డాక్టర్ల బృందం




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని కేర్ ఆసుపత్రికి చెందిన సీనియర కన్సల్టెంట్ డా. అర్జుమండ్ షఫీ నేతృత్వంలో వైద్య నిపుణులు అత్యవసర లోయర్ సెగ్మెంట్ సిజేరియల్ సెక్షన్‌ను నిర్వహించి, గర్భిణీ మహిళ శ్రీ రామ పార్వతి(33)ఆమె శిశువును రక్షించి, విజయవంతంగా ఆపరేషన్‌ను నిర్వహించారు. సమయానికి గర్భిణీ మహిళకు వైద్య బృందం తగిన నిర్ణయం తీసుకుని,అత్యాధునీక చికిత్సను నిర్వహించి, తల్లి,బిడ్డలను సురక్షితంగా ప్రసరించేవిధంగా ఇక్కడి డాక్టర్లు ఎంతో కీలకపాత్రను పోషించారు. శ్రీరామ పార్వతి 7నెలల గర్భిణీగా కేర్ ఆసుపత్రికి,రెగ్యూలర్ గర్భధారణ తనిఖీ చేయించుకుంటూ ఉండగా, మార్చి,17న భూణం కదలికలు తగ్గిపోయినట్లు డాక్టర్లు గుర్తించారు. వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించగా,థర్లో మెకోనియం కలిసినట్లు ,శిశువు మెడ చెట్టూ నాపడము చుట్టుకున్నట్లు నిర్ధారణ అయిందని,ఈ పరిస్థితిలో తల్లి,బిడ్డలకు ప్రమాదకరమని గుర్తించిన ఇక్కడి వైద్యులు అత్యవసర ంగా సిజేరియల్ సర్జరీ చేయాలని నిర్ణయంచడం జరిగింది. ఆపరేషన్ థియేటర్‌లో డా. అర్జుమండ్ షఫీ ఆధ్వర్యంలో వైద్య నిపుణులు గర్భిణీకి శస్త్ర చికిత్సలు నిర్వహించి, తల్లి,బిడ్డలను విజయవంతంగా రక్షించి,జననాంతరం,శిశువు ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు ఎన్ఐసియు బృందం అత్యుత్తమ చికిత్స అందించిందని ఆయన చెప్పారు. ఆసుపత్రి హెల్త్ కేర్ ఆపరేషన్స్ చీఫ్ ఆఫీసర్ డా. సామీ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అధునాతన మాతృ సంరక్షణలో నూతన మాణదండాలు సృష్టిస్తూ,అత్యున్నత స్థాయి వైద్యసేవలను అందించడానికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# నూతన తరానికి స్ఫూర్తిదాయకం భగవంతరెడ్డి కవిత్వం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక బాధ్యతలు నెరవేరుస్తూనే జరుగుతున్న అన్యాయాలపైన సుధీర్ఘ ప్రతిఘటనను సాగిస్తున్న భగవంతరెడ్డి ఆంగ్ల కవిత్వం నూతన తరానికి స్ఫూర్తిదాయకంగా ఉందని ఆంగ్లోపన్యాసకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ పెండ్యాల హరీంద్రనాద్ అన్నారు. సోమవారం ప్రశాంత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆచార్య కట్ట భగవంతరెడ్డి రచించిన జర్నీ త్రు స్ప్రింగ్ అండ్ థండర్ అనే ఆంగ్ల పద్య కావ్యాన్ని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ఆవిష్కర్తగా, ఏసిఎఫ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, పి.ఓ.డబ్ల్యు జాతీయ నాయకురాలు ఝాన్సీ, ప్రశాంత్‌నగర్ కాలనీ అధ్యక్షులు బాలాజీనాద్, కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, డాక్టర్ కట్టా చారుగౌతమ్ అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. జర్నీ త్రూ స్ప్రింగ్ అండ్ థండర్ ఆంగ్ల పద్య కావ్యాన్ని విశ్రాంత ఆంగ్ల ఉపన్యాసకులు, ప్రిన్సిపాల్ పెండ్యాల హరీంద్రనాద్ విశ్లేషించారు. సాహిత్యాన్ని వెనుకటి తరం చదివినంతగా, ఆదరించినంతగా ఇప్పటి తరం ఆదరించకపోవడానికి కారణం మీడియా కూడానా, తెలుగులో కంటే ఆంగ్లంలో నేటి తరం ఎక్కువ చదివే అవకాశం ఉంటుందన్నారు. ఈ పుస్తకంలో 72 పద్యాలు ఉండగా ఒక్కొక్కటి ఒక్కొక్క అంశాన్ని ప్రస్తావిస్తున్నది. పాలస్తీనా, ఉక్రెయిన్ యుద్ధాలు, మానవ సంబంధాలు, బంధాలు, మరణం, తల్లిదండ్రులు, అనేకానేక అనుభవాలు ఒక్కొక్కటి ఒక జీవిత పార్శ్వాన్ని తడిమేదిగా ఉందన్నారు. సామాజిక బాధ్యతలు నెరవేర్చుతూనే జరుగుతున్న అన్యాయాల మీద సుదీర్ఘ ప్రతిఘటనను సాగిస్తున్న భగవంతరెడ్డి పుస్తకం నూతన తరానికి పరియం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా




పాల్గొన్న పాశం యాదగిరి మాట్లాడుతూ వర్తమానం కాదు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రచనలు కొనసాగించాలన్నారు. పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు నారగోని వెంకటయ్య, కాలనీ వాసులు యుగంధర్‌రెడ్డి, దేవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బాలచందర్, జగన్మోహన్‌రావు, డి. రాములు, కమలాదేవి, నిర్మలచౌదరి, ప్రేమలత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఆలరించిన చిన్నారుల ప్రదర్శనలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని కాకతీయ పాఠశాలలో యుకెజి నుంచి 1వ తరగతి విధ్యార్ధులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలు రకరకాల ప్రదర్శనలతో అందరిని ఆలరించారు. పిల్లలు వేదికపై ఏ మాత్రం తడబడకుండా అనర్ఘళంగా ఉపన్యసించడం, విధ్యార్ధుల నృత్య ప్రదర్శనలు, శ్లోకాలు చెప్పడం, తల్లిదండ్రులతో డాన్స్‌లు చేయడం లాంటి ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎకడమిక్ డైరెక్టర్ ఆఫ్ ప్రీ ప్రైమరీ ఫర్ ఆల్ బ్రాంచెస్ కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆఫ్ ఇన్ తెలంగాణ పి. శ్వేతారెడ్డి మాట్లాడుతూ యాక్టివిటీ బేస్ లెర్నింగ్ పిల్లల సామర్ధ్యాలకు పదును పెట్టి అన్ని రంగాలలోను నైపుణ్యం సాధించేలా ప్రోత్సహించడమే తమ పాఠశాల ముఖ్య ఉద్దేశ్యమని, దానికి అనుగుణంగా విలువైన విద్య అందిస్థామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. పరిమళ మేడమ్ మాట్లాడుతూ మా పాఠశాలలో విలువైన విద్యతో పాటు మోటార్ స్కిల్స్, కాగ్నిటివ్ డెవలప్‌మెంట్, పోస్టర్ లెర్నింగ్, స్టోరీ టెల్లింగ్ తదితర కార్యక్రమాలలో పిల్లలను ప్రోత్సహిస్తామన్నారు. దీనిలో భాగంగా పిల్లలను అభినందించడానికి డైరెక్టర్ బి.వి.ఓ రవిప్రసాద్, డైరెక్టర్ రాధ, జోనల్ ప్రిన్సిపాల్ జి. రమేష్ చంద్ర, ప్రిన్సిపాల్ జి. పరిమళ పిల్లలను అభినందించి వారికి సర్టిఫికెట్లు అందించారు. విధ్యార్ధుల తల్లిదండ్రులు ఈ సభకు హాజరై విధ్యార్ధులను అభినందించడమే కాక ఎంతో అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని విధ్యార్ధులను ఆశీర్వదించారు.

# అయ్యప్పదేవాలయానికి సింగిల్ విండో మాజీ చైర్మన్ రూ. 2,22,222/-ల విరాళం

నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 24): నందిగామ మండల కేంద్రం సమీపంలో నిర్మితమవుతున్న అయ్యప్పదేవాలయానికి చేగూర్ సింగిల్‌విండో మాజీ చైర్మన్, దేవాలయ కమిటీ సభ్యులు చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య కుమారుడు మామిళ్ళ విఠల్ 2లక్షల 22వేల 222 రూపాయల విరాళం అందజేశారు. ఈమేరకు నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయాన్ని ఆయన సందర్శించి పునఃనిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం స్వామివారి ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతుగా 2,22,222 రూపాయల విరాళం ప్రకటించి విరాళంను ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిభావాలతోనే సమాజంలో శాంతి విరాజిల్లుతుందని, ప్రతి ఒక్కరు అయ్యప్ప దేవాలయ పునఃనిర్మాణంలో భాగస్థులు కావాలని కోరారు. అనంతరం ఆలయ పునఃనిర్మాణానికి విరాళం అందజేసిన మామిళ్ళ విఠల్‌ను ఆలయకమిటి సభ్యులు, నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, నందిగామ సింగిల్‌విండో చైర్మన్ తోట రాజగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు జిల్లెల్ల బాల్‌రెడ్డి, లక్ష్మయ్య యాదవ్, చెక్కల ఎల్లయ్య, హరిజీవన్, బంటారం సుదర్శన్ గౌడ్, నవాబ్‌పేట్ శేఖర్ గౌడ్, నారాయణ గౌడ్, దేపల్లె కుమార్ స్వామి గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్, మాజీ సర్పంచులు, నాయకులు జిల్లెల వెంకటరెడ్డి, జెట్ట కుమార్, బండి నీలమ్మ రాజు, రాజు నాయక్, జె.కె. నర్సింహ్మా, బుయ్యని మల్లేష్‌గౌడ్, నారాయణ గౌడ్, ఎద్దుల శ్రీకాంత్ గౌడ్, బంటారం జంగయ్య గౌడ్, కుమార్ గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, సుధాకర్, లింగం, బండి బుచ్చయ్య, యాదగిరి, నాగేందర్, నర్సింహ్మా, నాగరాజు, శ్రీనివాస్, బండి రమేష్, నిరంజన్ గౌడ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్ట్రోక్ చికిత్సలో నూతన ప్రమాణాలను నిర్దేశిస్తూ భారత దేశంలో మొట్టమొదటి ఎహెచ్ఎ ధృవీకృత సమగ్రమైన స్ట్రోక్ సెంటర్‌గా అవతరించిన అపోలో హాస్పిటల్స్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఎహెచ్ఎ) నుండి కాంప్రెహెన్సివ్ స్ట్రోక్ సెంటర్ (సిఎస్‌సి) సర్టిఫికేషన్‌తో హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్ దేశంలో స్ట్రోక్ చికిత్సకు సంబంధించి నూతన ప్రమాణాన్ని నెలకొల్పింది. ప్రత్యేక స్ట్రోక్ బృందాలు, అధునాతన ఇమేజింగ్‌తో స్ట్రోక్ డయాగ్నసిస్, క్రిటికల్ అత్యవసర ప్రతిస్పందనలతో అత్యంత కఠినమైన ప్రమాణాలను అందుకోగలదని ఎహెచ్ఎ సర్టిఫికేషన్‌తో హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్ విజయవంతంగా నిరూపించుకుంది. అత్యున్నత స్ట్రోక్-కేర్ సర్టిఫికేషన్ పొందిన భారతదేశంలో మొట్టమొదటి సంస్థగా ఎహెచ్ఎ దీనిని గుర్తించింది. జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ 24 గంటలూ పూర్తిగా అంకితం చేయబడిన ప్రత్యేకమైన మల్టిడిసిప్లినరీ స్ట్రోక్ బృందాన్ని కలిగి ఉంది. ఈ బృందంలో అత్యవసర వైద్యులు, న్యూరాలజిస్టులు, ఇంటర్వెన్షనల్ న్యూరో రేడియాలజిస్టులు, న్యూరో సర్జన్లు, ఇంటెన్సివిస్టులు, ప్రత్యేక నర్సింగ్ సిబ్బంది ఉన్నారు. మల్టిడిసిప్లినరీ నిపుణుల బృందంలో డాక్టర్ అలోక్ రంజన్-సీనియర్ కన్సల్టెంట్ అండ్ హెచ్‌ఓడి-న్యూరో సర్జరీ, డాక్టర్ ఇమ్రాన్ సుభాన్, సీనియర్ కన్సల్టెంట్ అండ్ హెడ్ - ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ కె. సుబ్బారెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఇంటెన్సివిస్ట్ అండ్ హెడ్ ఆఫ్ క్రిటికల్ కేర్ డాక్టర్ సురేష్ గిర్గాని, ఇంటర్వెన్షనల్ న్యూరో రేడియాలజిస్ట్, డాక్టర్ సి. రాజేశ్‌రెడ్డి, న్యూరాలజిస్ట్ ఉన్నారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతరెడ్డి మాట్లాడుతూ "భారతదేశంలో మొట్టమొదటి ఆసుపత్రిగా ప్రతిష్ఠాత్మకరమైన ఎహెచ్ఎ సర్టిఫికేషన్ సాధించడం, ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతను వెల్లడిస్తుందన్నారు. సమయం, నైపుణ్యం, ప్రాణాలను కాపాడుతుందని గుర్తించిన మేము మా శ్రేష్ఠత వినియోగంలో ఎలాంటి అవకాశాన్ని వదులుకోమన్నారు. ఈ సర్టిఫికేషన్ రోగులకు వేగవంతమైన, అత్యంత ఖచ్చితమైన సంరక్షణ మార్గదర్శకాలకు హామీ ఇస్తుందని, సాధ్యమైనంత ఉత్తమంగా కోలుకునేలా చేస్తుందని, ఇది మా నిరంతర శ్రేష్ఠత సాధన ప్రపంచ నాణ్యత, రోగి భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటాన్ని ప్రతిబింబిస్తుందని" అన్నారు. అపోలో హాస్పిటల్స్-తెలంగాణ ప్రాంత సీఈఓ వి. తేజస్విరావు మాట్లాడుతూ "ఈ ధృవీకరణ మేము అందించే అత్యున్నత స్థాయి సంరక్షణకు గుర్తింపు, దేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను మార్చాలనే మా ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. రోగ నిర్ధారణ నుండి రిహాబిలిటేషన్ వరకూ స్ట్రోక్ కేర్‌కు క్రాస్ డిసిప్లినరీ విధానం అవలంబించడం ద్వారా, ప్రతి రోగికి వైకల్యాన్ని తగ్గించడానికి, కోలుకోవడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన రీతిలో రూపొందించిన వైద్య సహాయం, క్రిటికల్-కేర్ మద్దతు లభిస్తుందని మేము నిర్ధారిస్తున్నాము. వ్యూహాత్మక భాగస్వాములు, నిరంతర పరిశోధన, కమ్యూనిటీ ఔట్‌రీచ్ ద్వారా ప్రతి చోటా రోగులు అత్యున్నత ప్రమాణాలతో చికిత్సను పొందగలిగేలా మేము స్ట్రోక్ కేర్‌ను పెంచుతున్నామని" అన్నారు. ఈ అక్రిడిటేషన్ మైలురాయి స్ట్రోక్ లక్షణాలు కనిపించడం నుండి రీహాబిలిటేషన్ స్ట్రోక్ తరువాత రికవరీ ద్వారా రోగులకు మద్దతు ఇవ్వడం వరకూ అపోలో హాస్పిటల్స్ తీసుకున్న సమగ్ర విధానాన్ని వెల్లడిస్తుంది. తరచుగా బ్రెయిన్ స్ట్రోక్‌గా పిలువబడ స్ట్రోక్ మెదడుకు రక్త సరఫరా సరిగా జరగనప్పుడు సంభవిస్తుంది. సాధారణంగా మూసుకుపోయిన లేదా పగిలిన నాళం కారణంగా రక్తప్రవాహం సరిగా లేకపోవడం జరుగుతుంది. ఈ కారణం వల్ల మాట్లాడటం, కదలడం లేదా శరీరం ఒకవైపు ఉపయోగించగల సామర్థ్యం వంటి కొన్ని శారీరక విధులను అకస్మాత్తుగా కోల్పోవడం జరుగుతుంది. వైకల్యాన్ని తగ్గించడంలో, ప్రాణాలను కాపాడటంలో వేగవంతంగా గుర్తింపు, తక్షణ చికిత్స చాలా కీలకం. హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్‌లో ఎమర్జెన్సీ హెడ్ డాక్టర్ ఇమ్రాన్ సుభాన్ మాట్లాడుతూ "తెలంగాణలో నిర్వహించిన అధ్యయనాల వ్యవస్థీకృత మల్టిడిసిప్లినరీ బృందాలు అందించే స్ట్రోక్ కేర్ సేవలతో అత్యవసర స్ట్రోక్ కేసులకు చికిత్స చేయడంలో నిర్మాణాత్మక క్లినికల్ నిర్వహణను అందించాల్సిన అవసరాన్ని చూపించాయి. మా అంకితమైన అత్యవసర నంబర్ 1066 రోడ్డుపై ఉన్నప్పుడు కూడా రోగికి చికిత్స చేయగల రీతిలో సౌకర్యాలు కలిగిన అంబులెన్స్‌లు బాగా శిక్షణ పొందిన అత్యవసర వైద్యులు, నర్సులతో మేము ఇప్పటికే ప్రపంచ స్థాయి స్ట్రోక్ కేర్‌ను అందిస్తున్నామన్నారు. భారతదేశంలో మొట్టమొదటి ఎహెచ్ఎ-ధృవీకృత సమగ్ర స్ట్రోక్ సెంటర్‌గా ఉండటం గర్వకారణమన్నారు."

# లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పైన అవగాహన ఉండీ మాట్లాడుతున్నారా

జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్:( మార్చి. 24):. మండల పరిధిలోని లక్ష్మి దేవి పల్లి ప్రాజెక్ట్ గురించి కొందరు నాయకులు ప్రాజెక్ట్ పై సంపూర్ణ అవగాహన లేక మాట్లాడి నారని సోమవారం నాడు స్థానిక బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సయీద్ హఫీజ్ విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. అనంతరము మాజీ సర్పంచ్ ల సంఘము అధ్యక్షుడు మీది గడ్డ బాబూరావు మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ఇక్కడ కట్టాలి ఎంతో ఎతూ ఉందిఅని మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ చేపెంతవరకు ఎవ్వరికీ తెలియదు అని ఆయన తెలిపారు. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు కు నీళ్ళు రావాలంటే కృష్ణా నది నుండి ఎత్తి పోతల ద్వారా నీళ్ళు తీసుకు రావాలి అని కే సి ఆర్ తెలిపారని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద (6) రిజర్వాయర్లను కట్టాలని అన్ని అనుమతులు మంజూరు చేశారు. నార్లపూర్. ఎదుల. వట్టెం. కరివెన. ఉద్దండపూర్ లు రిజర్వాయర్లు 90. శాతము పనులు కంప్లీట్ అయాయాని మీది గడ్డ బాబూరావు అన్నారు. ఈ ఒక్క ప్రాజెక్టు మాత్రం అప్పటి పరిస్థితు లు దేశ వ్యాప్తంగా కరోనా వచ్చి నందుకు ఇక్కడ ప్రాజెక్టుకు 5. వేల కోట్లు మంజూరు చేశారు అని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు లకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అని నామకరణము చేసినారు అని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడ ఆశాలకు నిరాశే మిగిలింది

- గత పదేండ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆశాలకు ఇచ్చిన హామిలు నెరవేర లేదు
- తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళజూసిన ఆశాల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం
- **2023** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశాకార్యకర్తలకు నెలకు రూ.**18**వేల కనీస వేతనం అమలుచేస్తామని హామిలిచ్చి.. నేడు పట్టించుకోకపోవడం సమంజసం కాదు : సిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ పెంటయ్య




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 24): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవీర్భావ అనంతరం తమ ఇబ్బందులు తొలగిపోయి ఉద్యోగ భద్రత లభిస్తుందని ఆశించిన ఆశా కార్యకర్తలకు గడి చిన 11యేండ్ల కాలంగా పాలక ప్రభుత్వాల ఉదాసీనత మూలంగా అనేక అగచాట్లు తప్పడం లేదని సిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ జె. పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకిచ్చిన హామిలను పదేండ్ల అధికారంలో పట్టించుకోకపోగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆశాల సమస్యలను పెడచెవిన పెట్టి, తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళజూసిన ఆశా కార్యకర్తలను మహిళలని చూడకుండ పోలీసులచే అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు. ఆశాకార్యకర్తల సమస్యల పరిష్కారానికై సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపుమేరకు సోమవారం చేపట్టిన ఆశా కార్యకర్తల ఛలో హైద్రాబాద్‌కు కమీషనర్ కార్యాలయం ముందు ధర్నాకు తరలుతున్న తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్‌చేశారు. ఈ మేరకు తలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ పెంటయ్య పోలీసు అధికారులతో మాట్లాడిన అనంతరం ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చకనే మట్టిలో కలిసిపోగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తలకు నెలకు 18వేల రూపాయల కనీస వేతనం అమలు చేస్తూ పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలను కల్పిస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ నేడు ఇచ్చిన హామిని తుంగలో తొక్కి శాంతియుత నిరసన చేపట్టాలనుకున్న ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్‌చేయించడం దుర్మార్గమైన చర్య అని పెంటయ్య విమర్శించారు. ఆశాలకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కాకతప్పదని, ఆశాల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం జరిగేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు సాగిస్తుందని పెంటయ్య ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్తల సంఘం తలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి శిరీష, గట్టుప్పులపల్లి పిహెచ్ఎస్ ప్రధాన కార్యదర్శి సుజాత, ఆశాకార్యకర్తలు నర్సమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి లను కలిసిన నూతన మార్కెట్ కమిటీ చైర్మన్





శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 24) కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ యార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి లను ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం ఇచ్చినందుకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. శంకర్పల్లి మార్కెట్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన తెలుగు పంచాంగాన్నీ ఆవిష్కరిస్తున్న సూర్య నారాయణమూర్తి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 24):వైదిక బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో నాదర్గుల్లోని కార్యాలయంలో ఆదివారం శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ డాక్టర్ కాకునూరి సూర్యనారాయణ మూర్తి చేతుల మీదగా ఆవిష్కరించారు. షష్ఠగ్రహ కూటమి కారణంగా ఏర్పడే సమస్యలను ఎదురుకోవడం కోసం వేద పారాయణం చేయాలని లలిత విష్ణు సహస్రనామ పారాయణాయలు చేయాలని ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ కె. సూర్యనారాయణ మూర్తి పిలుపునీచ్చారు. ఈ కార్యక్రమంలో మూర్తి శర్మ అనంతునీ జగన్నాథ శర్మ, ప్రభాకర్ శర్మ,రవి నారాయణమూర్తి శర్మ, ప్రకాశ శర్మ, వెంకటేశం తో పాటు కార్యవర్గ సభ్యులు పలువురు ఆధ్యాత్మికవేత్తలు గురువులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

★ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు పల్లాటి రవీందర్

★ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ




మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 24) : రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆ పార్టీ నోముల గ్రామశాఖ అద్యక్షుడు పల్లాటి రవీందర్ అన్నారు. మండల పరిధిలోని నోముల గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పేదలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రతలో భాగంగా రేషన్ కార్డుదారులకు ఉగాది నుండి సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తుందని, తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కందకట్ల ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్, పల్లాటి భాస్కర్, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, మాజీ ఎంపిటిసి పల్లాటి జయానందం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, వల్లూరి కవిత, పల్లాటి శారదమ్మ, సీనియర్ నాయకులు పల్లాటి బాల్‌రాజ్, పాశం వెంకటేష్ గౌడ్, కందకట్ల జైపాల్ రెడ్డి, యంపల్ల తిరుమల్ రెడ్డి, పల్లాటి యాదయ్య, మంగళారం రాజు, మహేష్, పల్లాటి రవి, కసరమోని రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మాదరమోని హరీష్, ఉపాద్యక్షులు పల్లాటి రమేష్, ఐతరాజు రాజు, ప్రధాన కార్యదర్శి పల్లాటి రమేష్, నల్ల భరత్, పల్లాటి శ్రీనివాస్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.